నాక్కావలసిన ఇన్‌ఫర్మేషన్ ఇవ్వమని."

"నో. నో. అది నియమాలకి విరుద్ధం."

"ప్రయివేట్ డిటెక్టివ్‌కి సహాయం తిరస్కరించకూడదు."

"నో....నో.... అది నియమాలకి విరుద్ధం."

ఏకదంతం ముందుకి వంగి చెప్పాడు—

"చూడండి. కళ్యాణ్‌ని ఎలాగైనా నేను వెదికి పట్టుకోవడం తథ్యం. మీరిప్పుడు సహాయం చేస్తే తేలికగా దొరుకుతాడు. లేదా కొంత ఆలస్యం అవుతుంది. మీ వల్లే తనని కనుక్కోవడం ఆలస్యం అయిందని తెలిస్తే మిమ్మల్ని అసహ్యించుకుంటాడు. నా ఐడెంటిటీ కార్డు చూపించినా మీరు మొండిగా వున్నందుకు మీరంటే అయిష్టం ఏర్పడుతుంది. అలాకాక మీరు సహాయం చేస్తే మిమ్మల్ని మెచ్చుకుంటారు. అప్పుడతను ఏభై లక్షలపైగా ఆస్తికి వారసుడు. ఏభై లక్షల రూపాయల ఆస్తికి వారసుడయినవాడు కృతజ్ఞతగా మీకో "టు-ఇన్-వన్"ఇవ్వచ్చు. మీరు కోరుకుంటే కలర్ టి.వి.నే ఇవ్వచ్చు. వీడియో బెటర్ కదా అన్నిటికన్నా?"

"వీడియోనా?"

"అది కాకపోతే స్విట్జర్లెండ్‌కి వెళ్ళొచ్చేందుకు మీకు, మీ భార్యకి ఏరోప్లేన్ టికెట్స్ ఇవ్వచ్చు. మీ కేసు నేను గట్టిగా రికమండ్ చేస్తాను."

గట్టిగా ఊపిరి పీల్చుకుని వదిలాడు. ఆయన కోరికలవేమీ కావు. తను స్వంతంగా నడిపే క్లినిక్‌కి విదేశాల నుంచి కొన్ని ఆధునిక పరికరాలు తెప్పించుకోవాలన్నది ఆయన జీవితాశయం.

గొంతు సర్దుకుని అడిగాడు.

"ఏం సహాయం కావాలన్నావ్?"

ఆ రోజు, మర్నాడు మధ్యాహ్నం దాకా ఏకదంతం అటెండెన్స్ రిజిస్టర్స్ శ్రద్ధగా పరిశీలించి. కళ్యాణ్ పేరున్న వారి వివరాలు చూశాడు కాని వాళ్ళలో తనకికావలసిన "చంటబ్బాయ్" దొరకలేదు.

అపరాధ పరిశోధకులలో సహజంగావుండే ఇన్‌స్టింక్ట్,సిక్స్త్ సెన్స్ ఏకదంతం విషయంలో సహజంగా చాలా తరచుగా పని చేయవు.




(కాలమ్ దాటని కథ)

# ఓ రచయిత కథ

—మల్లాది వెంకటకృష్ణమూర్తి

సుందరేశ్వర్ తెలుగు దేశంలో రచయితగా పుట్టి ఆరు సంవత్సరాలైంది. పదహారు కథలు ప్రచురింపబడ్డాయి. ఓ అసంపూర్ణ నవల ప్రస్తుతం అతని బల్లమీద వుంది.

సుందరేశ్వర్ తను రాసే ప్రతీ కథ బ్రహ్మాండం అనుకుంటాడు. తనలా మరెవరూ రాయలేరనే గర్వం అతని మాటల్లో, చేష్టల్లో తోటి రచయితల ముందు వ్యక్తం అవుతుంటుంది.



తన కథ ప్రచురింపబడ్డాక కొన్ని వారాలపాటు జాగ్రత్తగా వుత్తరాల శీర్షికని పరిశీలిస్తాడు.తన కథలని తిడుతూ వచ్చిన వుత్తరాలు చూస్తే సుందరేశ్వర్‌కి వళ్ళు మండుతుంది. పొగిడే వుత్తరాలు చదివితే ఆనందం వేస్తుంది. సుందరేశ్వర్ తనని పొగిడే వుత్తరాలే అధికంగా ప్రచురింపబడాలనుకుంటాడు. సాధారణంగా ప్రతీ రచయితలో వుండే ఈ గుణం అతనిలో కూడా వుంది. కాని సాధారణంగా తక్కువ రాసే ప్రతీ రచయితలో లేని ఓ గుణం కూడా సుందరేశ్వర్‌లో వుంది. అదే అతన్ని ఆ రోజు ఆఫీస్‌కి వెళ్ళి కొలీగ్స్‌కి తన మొహం ఎలా చూపించాలో తెలియని సంకట స్థితిలో పడేసింది.

ఓ వార పత్రిక సంపాదకుడు వెరైటీ కోసం పాఠకుల వుత్తరాలని కంపోజ్ చేయకుండా వారి చేతివ్రాతతో ప్రచురించాడు. వాటిల్లో ఓ వుత్తరం:

నా అభిమాన ప్రఖ్యాత యువ రచయిత సుందరేశ్వర్‌గారి వెండికలం నించి వచ్చిన బంగారుకథ 'ఇది మట్టినేల' ప్లాటినంలా వుంది. ఇంత మంచి కథ రాసినందుకు మా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు.

—మిస్ మహతి, రేణుక, వైజాగ్

ఆ వుత్తరంలోని చేతి వ్రాత—రచయిత సుందరేశ్వర్‌ది!

## 25

మర్నాడు మధ్యాహ్నం పన్నెండు ఇరవై అయిదుకి ఏకదంతం ఇంజనీరింగ్ కాలేజీలో రానుకున్న కళ్యాణ్ పేరు గురించిన వివరాలు ఆ సాయంత్రం తణిఖీ చేశాడు.

అతని మొహం ఆనందంతో వెలిగిపోయింది. 'హుర్రే' అని గట్టిగా అరవాలనిపించింది.

"నువ్వన్నమాట చంటబ్బాయ్‌వి" అప్లికేషన్‌లోని ఫొటో వంక చూస్తూ చెప్పాడు.

ఆ కాలేజీలో ఆఖరి సంవత్సరం పంతొమ్మిది వందల